'కంది' పూత 'బాగుంది'

- ఏపుగా పెరగడంతో అన్నదాతల్లో ఆశలు
- 6776 ఎకరాల్లో సాగు విస్తీర్ణం

ప్రజాశక్తి - యాదమరి

చిత్తూరు జిల్లాలో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా పరిధిలో కంది పంట ఆశాజనకంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు కంది పంట ఏపుగా పెరిగింది. దీని ప్రభావంతో పూత రావడం ఆలస్యమైంది. అయినా మొగ్గ దశలో ఉన్న పూతలో రైతుల్లో దిగుబడిపై ఆశలు రేకెత్తుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంటలో అంతర పంటగా రైతులు అధిక శాతం కందిని సాగు చేశారు.

కందిపంట

ప్రభుత్వం కంది పంట సాగుకు అవసరమైన విత్తనాలను ఉచితంగా అందించింది .దీంతో రైతులు వేరుశనగలో అంతర పంటతో పాటు వేరుగా కూడా కంది పంట సాగు చేశారు. చిత్తూరు జిల్లాలో 31 మండలాల్లో కంది పంట విస్తీర్ణం 6776.9 ఎకరాలు , అనప 1495.3 ఎకరాలు సాగు చేశారు. మండలాన్ని పరిశీలించినట్లయితే యాదమరి మండలంలో కంది పంట 56 ఎకరాల విస్తీర్ణం, అనప22 ఎకరాల, విస్తీర్ణంలో సాగు చేశారు. అక్టోబరు ,నవంబరు నెలల్లో ఏర్పడిన వరుస తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసాయి. దీంతో కంది పంట ఏపుగా పెరిగి ఆశాజనకంగా మారింది. వర్షాల వల్ల నవంబర్ లోని పూత దశలో రావలసిన పంట నెల రోజులు ఆలస్యంగా పూత పూయడం జరిగింది. ప్రస్తుతం పూత 30శాతం మేరకు మాత్రమే మొగ్గ దశలో ఉంది. వచ్చిన పూత మేరకు నాణ్యంగా ఉండడంతో పాటు ఇంకా పూత వచ్చే పరిస్థితి ఉంది. ఏపుగా ఉన్న పంటలు పూత కూడా ఆశించిన మేరకు వస్తుండడంతో రైతుల్లో దిగుబడి పై ఆశలు రేకెత్తిస్తున్నాయి.

పంట సాగుపై వ్యయం తగ్గుతుంది

- గోపాల్ రెడ్డి, ఆరిమాకులపల్లి

కంది పంట, అంతర పంటలు సాగు చేయాలంటే ప్రధానంగా భూమిలో దుక్కులు దున్నడం, ఎరువులు వేయడం, కలుపు తీయడం లాంటి పనులు చేయాల్సి ఉంటుంది. దీనికి కూలీల ఖర్చు అధికం అవుతుంది. అదే అంతర పంటలను సాగు చేస్తే వ్యయం కలిసి వస్తుంది. ఖర్చు తగ్గుతుంది. ఒకవేళ పంటలో నష్టం వాటిల్లిన మరో పంటలో లాభాలు పొందవచ్చు. అందుకే చాలామంది రైతులు మామిడి పంటలో, వేరుశనగ, మల్బరీ సాగు మొదలైన పంటల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్నాం. దీంతో పూర్తిగా నష్టం రాదు .ఓ పంట కాకపోయినా మరోటి అందుతుంది.

సస్యరక్షణతోనే మంచి దిగుబడి

- చరిత, వ్యవసాయ అధికారి, యాదమరి

కంది పంటలు సకాలంలో సస్యరక్షణ చేపడితే దిగుబడి ఆశించిన మేరకు చేతికి అందుతుంది. పంటకు మొగ్గ పిందె తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని అధిగమించి మంచి దిగుబడిన పొందాలంటే పూత మొగ్గ దశలో ఉన్నప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పురుగులను తొలిదశలోనే గుర్తించిన వెంటనే వేపగింజల కషాయం, లేదా వేపనూనె పిచికారీ చేయాలి. మొగ్గదశలో క్లోరిపైరిఫాస్, కాయ దశలో క్వినాల్‌ఫాస్ నీటిలోక లిపి పిచికారీ చేయాలి.

మృగరాజుల మరణఘోష..!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

జిల్లాలో మృగ రాజుల మరణఘోష ఎక్కువవుతోంది. మానవ తప్పిదాల వల్ల అవి మృత్యుపాలవుతున్నాయి. ఇటీవల కాలంలోనే ఆరు ఏనుగులు చనిపోయాయి. ఆహారం కోసం జనావాసాల్లోకి వచ్చి అవి మృత్యు ఒడికి చేరుతున్నాయి. వరుసగా ఏనుగులు చనిపోతున్నా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఐదేళ్లలో ఆరు గజరాజులు చనిపోయాయి. ఈ నెలలోనే రెండు మృతి చెందాయి. అయినా నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అధికారులు ఒకరిపైన ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. దీంతో ఏనుగులు మృత్యువాత పడుతున్నాయి. సాధారణంగా ఏనుగులకు ఆహారాన్ని పసిగట్టే నైపుణ్యం ఎక్కువ. రెండు కిలోమీటర్ల దూరంలో కూడా వీటికి తెలిసిపోతున్నాయి. దీంతో పాటు అటవీ ప్రాంతంలో వాటికి కావాల్సినంత ఆహారం చాలడం లేదు. కొత్తగా రుచి కోసం వస్తున్నాయి. ముఖ్యంగా పలమనేరు, బంగారుపాళ్యం వంటి ప్రాంతాల్లో వ్యాపారస్తులు పాడైపోయిన పంటల దిగుబడులను రోడ్డుపక్కనే పోసేస్తున్నారు. వీటిని పసిగట్టి ఏనుగులు జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. అలాగే ఏనుగులకు చెరకు, అరటి వంటి పంటలు అంటే చాలా ఇష్టం. వీటిని తినేందుకు వచ్చే క్రమంలో అవి పంటలను తొక్కి నాశనం చేస్తుంటాయి. ఈ క్రమంలో అవి మనుషుల ప్రాణాలను తీయడమే కాకుండా, అవి కూడా చనిపోతున్నాయి. ఇలా రాకుండా ఉండేందుకు కందకాలు తవ్వడం వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉంది. అయితే అధికారులు ఈ మేరకు పట్టించుకోవడం లేదు. మహారాష్ట్ర నుంచి టీములు వస్తాయి, సమస్య తీరుపోతుందని కథలు చెబుతున్నారు గానీ ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఏది ఏమైనా మూగజీవాలు మానవ తప్పిదాలకు చనిపోవడం బాధాకరం.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ : కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాకు మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణంలో అధికారులు అలసత్వం వీడి త్వరితగతిన పనులను చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్లను ఆదేశించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ ద్వారా జరుగుతున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పురోగతి, జల్ జీవన్‌మిషన్‌లకు సంబంధించి ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ నాగజ్యోతితో కలసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 488 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ మంజూరు కాగా 270 పూర్తిచేయడం జరిగిందన్నారు. మిగిలిన పురోగతిలో గల నిర్మాణపనులను వేగవంతం చేయాలని సూచించారు. జనవరి 15నాటికి జిల్లాకు మంజూరైన అన్ని కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణంకు సంబంధించి వారాంతపు లక్ష్యాలను పూర్తిచేయాలని సూచించారు. దీంతో పాటు జల్‌జీవన్ మిషన్ కింద ప్రతిఇంటికీ తాగునీటి కనెక్షన్ ఇవ్వడంలో భాగంగా జిల్లాకు 4,467 మంజూరు కాగా ఇప్పటి వరకు 1193 కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా ఇండ్లు నిర్మించుకున్న ప్రతి లబ్ధిదారుడి ఇంటిటీ కుళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.

సుందరంగా కట్టమంచి చెరువు: కమిషనర్

కట్టమంచి చెరువును పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని కట్టమంచిచెరువు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కమిషనర్ కట్టమంచి చెరువుకట్టను పరిశీలించారు. గడిచిన రెండు రోజులుగా కట్టమంచి చెరువు పరిసరాలను పారిశుధ్య కార్మికులు గ్యాంగ్ వర్క్ నిర్వహించి శుభ్రం చేశారు. ఈపనులను శనివారం సాయంత్రం కమిషనర్ పరిశీలించారు. చెరువుకట్ట, చెరువు పరిసరాలు సుందరంగా మార్చాలని చెప్పారు. చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్తంభాలకు రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాల్లో పిచ్చిమొక్కలు మొలవకుండా క్రమం తప్పకుండా శుభ్రత పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. సుందరీకరణ పనులకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకానాథం, నరసింహ, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

నగరపాలక పరిధిలో జగనన్న కాలనీల్లో పక్కాగృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలని కమిషనర్ అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, మెప్మా, అమినిటీ కార్యదర్శులు, మేస్త్రీలు, లబ్ధిదారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గృహాలను వేగంగా పూర్తి చేయించాలని, ఇందుకోసం మేస్త్రీలను, లబ్ధిదారులతో టైఅప్ చేయించాలని, నిర్మాణపనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు డ్వాక్రా సంఘాల నుంచి వీలైనంత మేర రుణ సాయం అందించాలని, లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేలా చైతన్యం కలిగించాలన్నారు. ఈసమావేశంలో హౌసింగ్ డీఈ రమణమూర్తి, ఏఈ శ్రీధర్, మెప్మా సీఎంఎం గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: హైకోర్టు విడుదల చేసిన వివిధ ఉద్యోగాల ఖాళీల నోటిఫికేషన్‌కు సంబంధించి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిధిలోని న్యాయస్థానాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఈనెల 21 నుండి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించే పరీక్షా కేంద్రాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు శనివారం ఉదయం తిరుపతి జిల్లా కోర్టు నుంచి 3వ అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, జడ్జి ఎన్.నాగరాజులతో కలిసి పరిశీలించారు. ముందుగా చంద్రగిరి మండలం రామిరెడ్డిగారిపల్లి సమీపంలో ఉన్న కేఎంఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌సైన్స్ కళాశాలను, తిరుపతి మండలం, చెర్లోపల్లి, జూపార్కు రోడ్డులోని అయాన్ డిజిటల్ జోన్, పుత్తూరులోని శ్రీవెంకటేశ్వర పెరుమాళ్ ఇంజనీర్ కళాశాలలో నిర్వహించే పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. స్టెనోగ్రాఫర్, గ్రేడ్-3, జూనియర్ సహాయకులు, టైపిస్టులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎగ్జామినర్, కాపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్లు, డ్రైవర్, ప్రాసెస్ సర్వర్, ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మూడు విడతలలో కంప్యూటర్ అథారిటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు, రెండో విడత మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మూడో విడత సాయంత్రం 4 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో నెట్‌కనెక్షన్లను, అభ్యర్థులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని సంబంధిత పరీక్షాకేంద్రాల యాజమాన్యానికి ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ వారిని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య సిబ్బందిని, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. అలాగే తాగునీరు, వసతి కల్పించాలని, మరుగుదొడ్లు ఏర్పాటు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు క్యాంటీన్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని సంబంధిత వారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరిగేవిధంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత పరీక్ష కేంద్రాల కళాశాల యాజమాన్యం అధికారులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా జడ్జి భీమారావు

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

మురగేష్ చెందిన మామిడి చెట్లను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు రూరల్‌లోని మొసలిమడుగు గ్రామసమీపాన గల ఏటిగడ్డ గ్రామంలో శుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో ఓ ఒంటరి ఏనుగు పంటలను నాశనం చేసింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... గ్రామానికి చెందిన మురగేశ్ అనే రైతు ఇంటికి ఆనుకుని ఉన్న వ్యవసాయ పొలానికి వేసిన ఇనుప కంచెను విరిచి పక్కనున్న ఓ మామిడి చెట్టును విరిచేసింది. అలాగే సుమతమ్మకు చెందిన అరటితోటను, వేలుమురగ, రాజేంద్రలకు చెందిన కొబ్బరిచెట్లను తొక్కి పశు గ్రాసం తిని ధ్వంసం చేసింది. అంతేకాకుండా ఉమాపతి నాయుడు అనే రైతుకు చెందిన మామిడి తోటలోకి ప్రవేశించి కొమ్మలు విరిచేసింది. అనంతరం అడవిలోకి వెళ్లిపోయింది. ఏనుగు దాడిలో రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో బీట్ ఫారెస్ట్ ఆఫీసర్ గ్రామానికి చేరుకుని ఏనుగు వలన కలిగిన నష్టాన్ని పరిశీలించారు. అప్పులు చేసి పంటలు పండిస్తుంటే ఏనుగులు తొక్కి నాశనం చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పంటపొలాలపై ఏనుగులు రాకుండా వీటిపై తగు చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటివరకు పెండింగులో ఉన్న సోలార్ ఫెన్సింగ్ మరమ్మతులను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అర్జీలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు చేపడుతున్న సమయంలో 90శాతం పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి పనులను వెంటనే గుర్తించి అనుమతులు పొంది అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. శనివారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వంకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయం నుంచి ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 3137 పనులను గుర్తించడం జరిగిందని ఇందులో జిల్లా కలెక్టర్ ఆమోదం 1514 పనులకు పూర్తి అయిందని ఇందులో 100శాతం పనులు 286 పూర్తి కావడం జరిగిందని, మిగతా పనులు వివిధ దశలో ఉన్నాయని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 730 పనులు, పంచాయతీరాజ్ విభాగంలో 616 పనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో 85 పనులు, 66 పనులు ఇతర ఇంజనీరింగ్ విభాగాలలో జరుగుతున్నాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ సిమెంట్ కోసం ఇండెంట్ పెట్టాలని ఇప్పటికే ఇండెంట్ పెట్టి ఉంటే వస్తున్న సిమెంటును చూసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు వాటి వేగవంతం గురించి కలెక్టర్ అడిగారు. అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీరాజ్ విభాగంలో పనులు పూర్తి అయిన వాటికి వెంటనే బిల్లులు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పూర్తి అయిన పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు పెడితే మంజూరు కావడం జరుగుతుందని ఇబ్బంది ఉండదని అన్నారు. అందరూ ఎంపీడీవోలు ఇంజనీరింగ్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మొదటి దశలో ఏవిధంగా పనులు మంజూరు చేయించుకుని బిల్లులు పెట్టే వరకు ప్రక్రియ తెలిసిందని ఈ మేరకు పనులను వేగంగా నిర్వహించాలని అన్నారు. మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇంకా ఏవైనా సిమెంట్ ఇతరత్రా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని అన్నారు. సిమెంటుకు సంబంధించి కంపెనీలు వేగంగా మంజూరు చేస్తున్నాయని ఆ విధంగా బిల్లులు వారికి చెల్లిస్తే సిమెంట్ రావడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్‌తో పాటు ఎస్‌ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఇఆర్‌డబ్ల్యుఎస్ నాగజ్యోతి, సిపిఓ ఉమాదేవి, జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పోలీస్ కానిస్టేబుల్స్, ఎస్‌ఐ పోస్టుల భర్తీలో అభ్యర్థులకు పోలీస్‌శాఖ అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక ఆర్‌ఆర్ గార్డన్స్‌లో పోలీసు అభ్యర్థులకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీసు నియామకాలు విడుదల చేసిన విషయం విధితమే. ఇందులో భాగంగా జిల్లాలోని అభ్యర్థులకు రాతపరీక్షకు ఎలా చదువుకోవాలని, దేహదారుడ్య పరీక్షకు ఎలా సిద్ధమవ్వాలనే దానిపై ఎస్‌ఐలతోపాటు పట్టణంలోని కుట్టి స్టడీసర్కిల్ వారి ఉపాధ్యాయులతో అవగాహన సదస్సుకు విచ్చేసిన వారికి భోదన చేయడం జరిగింది. అభ్యర్థులు అందరు తక్కువ సమయం ఉన్నందున చాలాఏకాగ్రతతో చదువుకొని వారు అనుకున్న ఉద్యోగానికి అర్హత పొంది ఉన్నతస్థాయికి చేరాలని, నియామక ప్రక్రియ అయ్యే వరకు అందరు వారి మొబైల్స్, ఇతరత్రా దష్టి మరలించే వాటిని పక్కన పెట్టి చదువుకోవాలన్నారు. ఇప్పటి నుండే దేహదారుఢ్య పరీక్షలకు కూడా సిద్ధం అవ్వాలని, ప్రతిరోజు ఉదయం గ్రౌండ్‌కు వెళ్లి సాధన చెయ్యాలని సూచించారు. మహిళలు అన్నిరంగాలలో ముందుకు సాగుతున్న ఈతరుణంలో పోలీస్ కొలువులో కూడా వారి ప్రతిభ కనబరచాలని ఆశిస్తూ ఇక్కడికి విచ్చేసిన మహిళలు ఉద్యోగం సాదించి మరింతమంది స్త్రీలలో ధైర్యాన్ని నింపి వారికి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. పోలీసు ఉద్యోగాలు ఎలా ఉంటాయనే అంశం గురించి వివరించారు. అభ్యర్థులు కూడా ఎంతో ఉత్సాహంగా సదస్సులో పాల్గొని వారికి ఉన్న సందేహాలను సైతం నివత్తి చేసుకున్నారు. అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించడానికి ప్రయత్నిస్తున్నామని వాటి గురించి వివరాలు త్వరలోనే పత్రికా ముకాన వెల్లడిస్తామని తెలిపారు.

పోలీస్ అభ్యర్థుల శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఎస్పీ

నత్తనడకన ప్రభుత్వ భవన నిర్మాణాలు

- కాంట్రాక్టర్లకు అందని బిల్లులు
- పూర్తి గాని ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి- యాదమరి:

మండలంలో పలు అభివద్ధి పనులకు సంబంధించి బిల్లులు అందకపోవడంతో ప్రభుత్వ భవననిర్మాణ పనులు నత్తనడకంగా సాగుతున్నాయి. గ్రామసచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో యాదమరి మండలంలో 26 గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా 18 సచివాలయాలు భవనాలు మంజూరు చేశారు. వాటికి ఒక భవనానికి 25 నుంచి 40లక్షలు వరకు అంచనా వ్యయం.

మండలంలో 18 భవనాలు మంజూరు అయితే 13 పూర్తయినాయి. ఇంకా ఐదు భవనాల పనులు చేపట్లేదు. రైతులు ఉపయోగకరంగా రైతు భరోసా కేంద్రాలను 17 మంజూరైనాయి. ఈ భవనాలకు అంచనా వ్యయం 21లక్షలు అయితే మండలంలో 17 భవనాలు మంజూరు అయితే 9 భవనాలు పూర్తి అయ్యాయి. ఎనిమిది భవనాలు పూర్తి కాలేదు. వైయస్సార్ హెల్త్ క్లినిక్లు 14 మంజూరైనాయి. వీటికి ఒక భవనానికి అంచనా వ్యయం 17 లక్షలు ఐదు భవనాలు పూర్తయినాయి. తొమ్మిది భవనాలు పనులు ఇంకా చేపట్లేదు. మండల పరిధిలో ప్రభుత్వ భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని జిల్లాస్థాయి అధికారులు పదేపదే సమావేశాల్లో చెప్తున్నారు. కానీ మండలంలో మాత్రం పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయితే నిర్మాణాలను సగానికి పైగా చేసిన గాని బిల్లులు సక్రమంగా రాకపోవడంతో కాంట్రాక్టర్లు భవననిర్మాణ పనులు చేపట్టడంలో వెనకడుగు వేస్తున్నారు. అలాగే మండలపరిధిలో నిర్మాణాలు ప్రారంభం గానీ మిగిలిన భవనాలకు పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు.

దీంతో మండలంలో ప్రభుత్వ కార్యాలయ భవన నిర్మాణ పనులు నత్తనడుగున సాగుతున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలు అయితే గ్రామ సచివాలయ భవనాలు ఆర్‌బికే సెంటర్లు, వైఎస్‌ఆర్ హెల్త్‌క్లినిక్లు పనులు ప్రారంభించలేదు. మండల పరిధిలో బల్క్‌మిల్క్ సెంటర్లు 18 మంజూరైనాయి. వీటి అంచనా వ్యయం ఒకటికి 17.64లక్షలు అలాగే డిజిటల్ లైబ్రరీకి 26 వీటి భవన నిర్మాణానికి అంచనా వ్యయం ఒకటికి 16 లక్షలు. అయితే ఈ భవన నిర్మాణపనులు చేపట్టేందుకు గుతేదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో పనులు పూర్తిగా ప్రారంభం కాలేదు. ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో అందితే భవన నిర్మాణపనులు వేగవంతం చేపడతామని ఇటు కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. బిల్లులు సకాలంలో అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గుత్తేదారులు వాపోతున్నారు.

యాదమరి మండలం కొట్టాలం గ్రామపంచాయతీ సచివాలయం నత్తనడకన సాగుతున్న నిర్మాణ పనులు

సకాలంలో బిల్లులు చెల్లిస్తే పనులు చేపడతాం

- వరదరాజుల నాయుడు

ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లిస్తే నిర్మాణపనులు సకాలంలో చేపట్టేందుకు వీలుంటుంది. పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు పూర్తిస్థాయిలో రాకపోవడంతో సచివాల భవనాల పనులు ఆపేసాం. చేసిన పనులకు బిల్లులు మంజూరు అయితే వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. భవనమును అందుబాటులోకి తీసుకొస్తాం.

అసంపూర్తి భవనాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం

- శివరాజ్, మండల అభివృద్ధి అధికారి, యాదమరి

మండల పరిధిలోని అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేసేందుకు ఆ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజాప్రతినిధులులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. పెండింగ్ బిల్లులు కూడా ప్రభుత్వం నుంచి మంజూరైన వెంటనే వారి ఖాతాలకు జమ అవుతుందని తెలిపారు.

మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ

- ఫలితమిస్తున్న అధికార యంత్రాంగం ఒత్తిడి
- ఆస్తిపన్ను చెల్లిస్తున్న బకాయిదారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిల కొండ కరుగుతోంది... మొండి బకాయిల వసూళ్ల కోసం నగరపాలక కమిషనర్ డాక్టర్ జె.అరుణ రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ ప్రకారం రెవెన్యూ యంత్రాంగం తెస్తున్న ఒత్తిడి కారణంగా బకాయిదారులు ఒక్కొక్కరుగా పన్నులు చెల్లిస్తున్నారు. మనల్ని అడిగే వారు ఎవరున్నారులే.. అనుకొని బహుళ అంతస్తుల భవనాల్లో దర్జాగా వ్యాపారాలు, సంస్థలు నిర్వహిస్తూ.... నగరపాలక సంస్థకు ఆస్తిపన్ను కట్టకుండా ఏళ్ల తరబడి మొండి చేస్తున్న వారు... అధికారి యంత్రాంగం మొండి పట్టుదలతో చేసేదిలేక పన్నులు చెల్లిస్తున్నారు. గడచిన రెండునెలల కాలంలో ఇలా మొండిబకాయిల రూపంలో నగరపాలక సంస్థకు రూ.కోటి పైగా జమ అయ్యింది.

రెడ్ నోటీసులు జారీ...

నగరపాలక సంస్థ పరిధిలో దీర్ఘకాళికంగా పన్నుల చెల్లించని వారిపై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేకంగా దష్టి సారించింది. నగరపాలక సంస్థ పరిధిలోని 50 వార్డు సచివాలయాల పరిధిలోని టాప్ 100బకాయిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇదే సమయంలో అత్యధిక మొత్తంలో, గత కొన్ని ఏళ్లుగా పన్నులు చెల్లించని వారి జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితా ఆధారంగా పన్ను చెల్లింపుదారులకు నగరపాలక సంస్థ నిబంధనల మేరకు నోటీసులు జారీ చేశారు. నోటీసు జారీ చేసిన స్పందించని వారికి తదుపరి చర్యల్లో భాగంగా రెడ్ నోటీసులు జారీచేశారు. ఇదే సమయంలో ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు వెళ్లడం, మొండి బకాయిదారులపై ఒత్తిడి తేవడం ప్రారంభించారు. ప్రధానంగా హోటళ్లు, విద్యాసంస్థలు, గ్రానైట్ పరిశ్రమలు, షోర్ రూములు, పెద్దపెద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్న భవనాలకు సంబంధించి ఉన్నతాధికారులే రంగంలోకి దిగి పన్నులు చెల్లించాలని, లేనిపక్షంలో భవనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

ఇటీవల కాలంలో స్టార్ హోటల్, విద్యాసంస్థకు ఉన్నతాధికారులు ఇలాంటి హెచ్చరికలు జారీ చేశారు. దీంతో దిగివచ్చిన బకాయిదారులు ఆస్తి పన్నులు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. ఇదే సమయంలో బకాయిదారులకు వాయిదాల రూపంలో చెల్లించేందుకు అవకాశం కల్పించడంతో చాలామంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తి పనులు చెల్లిస్తున్నారు.

ఆస్తిపన్ను వసూలు కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న నగర కమిషనర్ అరుణ

పన్నులు చెల్లించి సహకరించండి..

- డాక్టర్ జె.అరుణ, నగరపాలక కమిషనర్

నగరంలో మాలిక సదుపాయాల కల్పనకు నగరపాల సంస్థకు వచ్చే పన్నులే ప్రధానవనరు. నగరంలోని ఆస్తిపన్ను బకాయిదారులు స్పందించి పన్నులు సకాలంలో చెల్లించాలి. మొండి బకాయిలు, ఎక్కువ మొత్తంలో పెండింగ్ ఉన్న బకాయిలను వసూలు చేయడానికి నగరపాలక అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యల కారణంగా చాలామంది తమ బకాయిలను చెల్లించారు. మిగిలిన వారు సకాలంలో పన్నులు చెల్లించాలి. లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం, అవసరమైతే భవనాలు సీజ్ చేయడానికి వెనకడుగు వేయం.

కారుచౌకగా విజయ డెయిరీని అప్పగించారు

కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు జిల్లాకే తలమానికంగా ఉంటూ పాడి రైతులను ఆదుకున్న విజయ డెయిరీ సంస్థను కారుచౌకగా 99సంవత్సరాల లీజుకు ఇవ్వడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. వెంటనే డైరీ కార్మికులకు బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను జిల్లా పాడి రైతులను నిండా ముంచిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా మేము అధికారంలోకి వస్తే చిత్తూరు విజయ డెయిరీ తెరిపించి పాల రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనప్పటికీ ఆ హామీని నెరవేర్చకపోగా నేడు రైతులు ఆస్తి అయిన విజయ డెయిరీ ఆస్తులను రూ.500కోట్లు విలువ చేసే వాటిని కారు చౌకగా రూ.90కోట్లకు అమూల్ సంస్థకు అప్పగించడం శోచనీయమన్నారు. 99 సంవత్సరాలు లీజ్ కేవలం అంటేనే ప్రైవేటుపరం చేసినట్లు అవుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం డెయిరీని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అధికారం ఉంటే ఏమైనా చేయవచ్చా..,..

మాచర్ల ఘటన పై స్పందించిన అమర నాథ రెడ్డి

ప్రజాశక్తి- పలమనేరు: అధికారం తమ చేతిలో ఉందని వైసిపి నేతలు రాష్ట్రంలో అడ్డు అదుపు లేని అరాచకాలు సష్టిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేసే ఘటనలకు పాల్పడడం దుర్మార్గమని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మాచర్లలో వైసిపికి చెందిన అల్లరిమూకలు చేసిన విధ్వంసకాండపై శనివారం ఆయన స్పందిస్తూ విలేకరుల సమావేశంలో ఆ ఘటనను ఖండించారు. ఏపీలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తోంది అనడానికి మాచర్ల ఘటనే నిదర్శనమన్నారు. పోలీసులు సమక్షంలోనే టిడిపి నేత బ్రహ్మారెడ్డి ఇంటితోపాటు తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టి రౌడీ మూకలు మూడు గంటలపాటు విధ్వంసకాండ సష్టించారంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రతిపక్షంతో పాటు ప్రశ్నించే వారి గొంతులను నొక్కేయడమే పనిగా ఈ ప్రభుత్వం పెట్టుకుందని, రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మరోవైపు ఓటమి భయంతోనే ప్రతిపక్షనేతలపై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ దాడులు జరిగిన వారిపైనే కేసులు బనాయించి అరెస్టులకు పాల్పడడం బాధాకరమన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని ప్రజలు, ప్రతిపక్షం కన్నెర్ర జేస్తే ఈ ప్రభుత్వం అదఃపాతాళంలోనికి చేరడం ఖాయమన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసేలా ప్రేక్షక పాత్ర వహించడం మంచిది కాదని హితవు పలికారు. మాచర్ల ఘటనకు కారణమైన రౌడీ మూకలను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

ప్రజాశక్తి- కార్వేటినగరం: విద్యాభివద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని టీకెఎంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత అన్నారు. శనివారం వెంకటమునిశెట్టి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 90మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. అలాగే సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో 15వేలు విలువ చేసే గ్యాస్ స్టౌవ్, వంటపాత్రలను వితరణగా అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాల అభివద్ధికి ప్రభుత్వంతోపాటు దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. గ్రామాల్లో ఇలాంటి దాతలు ఉండడం వల్ల ప్రభుత్వపాఠశాలలు దినదినాభివద్ధి చెందుతుందన్నారు. అనంతరం సర్పంచ్ మంగమ్మ మాట్లాడుతూ విద్యకు పేదరిక అడ్డుకాకూడదని. ప్రతిఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు. పాఠశాల అభివద్ధి కోసం ముందుకొచ్చిన వెంకటమునిశెట్టి కుటుంబానికి, గ్రామస్తులకు కతజ్ఞతలు తెలిపారు. వైసిపి నాయకులు ఆకులగోపి, లక్ష్మీపతిరెడ్డి, రాజారాం, మందడి, మునిమందడి, మురళీ, కేశికంటి రాము సుబ్రమణ్యం, కర్రెబ్బ పాల్గొన్నారు.

పాఠశాలకు వంట పాత్రలు చితరణ చేస్తున్న దాతలు

'సహకార బంధు' సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలోని వెదురుకుప్పం మండలం పచ్చికాపలంలో ఉన్న డిసిసిబి బ్యాంకులో సహకార బందు డిపాజిట్ పథకంతో అధిక వడ్డీ పొందవచ్చునని ఆ బ్యాంకు మేనేజర్ పార్వతి తెలిపారు. శనివారం ఆమె

మీడియాతో మాట్లాడుతూ సహకార కేంద్ర బ్యాంకు ప్రవేశపెట్టిన సహకార బంధు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడంతో పాటు బ్యాంకులో డిపాజిట్లు చేయాలని కోరారు. డిసిసిబి బ్యాంకు ద్వారా సాధారణ డిపాజిట్లకు 7.25శాతం వడ్డీ 555 రోజులకు సీనియర్ సిటిజనులకు 8శాతం వడ్డీ వస్తుందన్నారు. సహకార బంధు డిపాజిట్‌లు సేకరణ ఈనెల 16 నుంచి 31 తేదీ వరకే ఉంటుందని, డిపాజిట్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. డిసిసిబిలో పొదుపు చేస్తే ఇతర బ్యాంకులకంటే అధికవడ్డీ వస్తుందని చెప్పారు. మరిన్ని వివరాలకు 91001 27753 నంబర్‌కి ఫోన్‌చేసి సంప్రదించవచ్చునని తెలిపారు.

కార్వేటినగరం: సహకార బంధు పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ వహీదా అన్నారు. శనివారం తమ కార్యాక్రమంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్రబ్యాంకుల్లో డిపాజిట్లు చేసి అధికవడ్డీని పొందాలని సూచించారు. సహకార బంధు పథకం ద్వారా సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ ఆదా అవుతుందన్నారు. కనిష్ట డిపాజిట్ రూ. వెయ్యి నుంచి స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే సీనియర్ సిటిజన్లకు నుంచి 75 శాతం అదనపు వడ్డీ ఇవ్వడం జరుగుతుందని అలాగే డిపాజిట్లకు డీఐసీజీసీ ఇన్సూరెన్స్ రక్షణ కూడా ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు బ్యాంకు మేనేజర్ను సంప్రదించాలని సూచించారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి- యాదమరి: పంట సస్యరక్షణ చర్యలతోనే అధిగ దిగుబడి సాధించవచ్చని డీఆర్సీ వ్యవసాయ అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా శనివారం ఓటేరుపల్లి గ్రామం, కాసిరాళ్ల రైతుభరోసా కేంద్రంలో జిల్లావనరుల కేంద్రం (ఆత్మ)వారి ఆధ్వర్యంలో రబీ పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతిరైతు పంట వేసే ముందు విత్తనశుద్ధి తప్పక చేయాలన్నారు. పురుగులమందు వలన కలిగే దుష్ప్రభావాలు సమగ్ర పోషక యజమాన్యం సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ భగవతి, వ్యవసాయ అధికారి టి.చరిత, కాశిరాల అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయిరెడ్డి, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

రాష్ట్ర స్థాయి కుస్తీపోటీలకు టీకేఎం పేట విద్యార్థి

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు టీకేఎం పేట ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. దిలీప్‌కుమార్ ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం లలిత తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ ఇటీవల వడమాలపేట ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన ఎసీఎఫ్ఎస్ఐ జిల్లా స్థాయి 48 కేజీల బాలుర విభాగం అండర్ -17 కుస్తీ పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారని, అదే విధంగాహ్ 18నుంచి 20వ తేదీ వరకు రేణిగుంట ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థికి కుస్తీపోటీల్లో తరిఫీదు ఇచ్చిన పీఈటీ విజయకుమార్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు టేకుమంద విద్యార్థులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణురెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పట్టణంలో అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు. ప్రాథమికున్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలగా ఎదిగిన కొద్దిరోజుల్లోనే విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు భూమిక, ధనలక్ష్మి, 10వ తరగతి విద్యార్థులు మదన్, పవన్ ఎంపికవ్వడం పట్ల సర్పంచ్ రత్నయ్య, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమరనాథ్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అంగన్వాడీ టీచర్లకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పెద్దఉప్పరపల్లి అంగన్వాడీ(1) టీచర్ నజ్మా సూపర్వైజర్గా ఉద్యోగ్యోన్నతి పొందారు. శుక్రవారం కర్నూలులో జరిగిన ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానంతరం ఆమెకు సూపర్వైజర్గా ఉద్యోగ్యోన్నతి పొందినట్టు ధ్రువపత్రాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ నిబద్ధతతో అంకితభావంతో బాధ్యతగా విధులు నిర్వహించినందుకు ఉద్యోగ్యోన్నతి పొంది పలమనేరు సెక్టార్‌లో బాధ్యతలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే చౌడేపల్లి ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని సదుం మండలానికి చెందిన అన్నపూర్ణ ఊటుపల్లి పంచాయతీ పుట్టవారిపల్లి, వెంకటేశ్వరి గొంగివారిపల్లి పంచాయతీ దొడ్డివారిపల్లి ఇరువురు అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తూ ఉద్యోగ్యోన్నతి పొంది ఒకరు చిన్నగొట్టిగల్లు మండలానికి మరొకరు కుప్పం మండలంలో సూపర్వైజర్లుగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ చౌడేపల్లి సిడిపిఓ సరళదేవి మాట్లాడుతూ చౌడేపల్లి సెక్టార్ పరిధిలో నలుగురు అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లుగా ఉద్యోగ్యోన్నతి పొందారని సదుం ఇద్దరు సోమల చౌడేపల్లి ఒక్కొక్కరు పదోన్నతి పొందారని తెలిపారు.

రొంపిచెర్ల: రొంపిచర్ల క్రాస్ అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న గుర్రం సుహాసిని ఐసీడీఎస్ సూపర్వైజర్గా పదోన్నతి లభించింది. గత 15సంవత్సరాలుగా అంగన్వాడీటీచర్గా పనిచేస్తున్న ఆమె రెండు నెలల క్రితం ప్రభుత్వం నిర్వహించిన అంగన్వాడీ సూపర్వైజర్ గ్రేడ్-2 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. దీంతో కర్నూల్ ఆర్‌జేడీ కార్యాలయంలో అంగన్వాడీ సూపర్వైజర్గా పదోన్నతి కల్పించి, నియమాక పత్రాలను అందజేశారు. దీంతో ఆమె చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టుకు అంగన్వాడీ సూపర్వైజర్గా శనివారం బాధ్యతలు చేపట్టనున్నారు. విధినిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా పలుమార్లు అధికారుల నుంచి ప్రశంసలు, అవార్డులను తీసుకున్నారు. అంగన్వాడీ టీచర్ ఉద్యోగోన్నతిపై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- గంగాధర్‌నెల్లూరు: ప్రాజెక్టు పరిధిలోని రెండు మండలాల్లో ఖాళీలున్న అంగన్వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ వినతశ్రీ కోరారు. ఈసందర్భంగా స్థానిక కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ గంగాధరనెల్లూరు మండలం వేల్కూరు కొత్త దళితవాడలోని అంగన్వాడీ వర్కర్ పోస్టు (ఎస్సీ మహిళ), కలిజవేడు అంగన్వాడీ ఆయాపోస్ట్ (ఓసి- ఈడబ్ల్యూఎస్), బాలాపురం అంగన్వాడీ ఆయా పోస్ట్ (ఓసి మహిళ), పెనుమూరు మండలం చార్వకానిపల్లె అంగన్వాడీ వర్కర్ పోస్టుకు (బీసీ- ఏ) అర్హులైన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు అందజేయాలని కోరారు. పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలని, స్థానికులై వివాహితులుగా ఉండాలన్నారు. అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందినవారైతే కులం, ఆదాయం సర్టిఫికెట్లను ఆయా మండలాల తహశీల్దార్ ఆఫీస్ నుంచి పొంది దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈనెల 27వ తేదీ సాయంత్రం 5గంటల లోపు గంగాధరనెల్లూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో నేరుగా గానీ పోస్ట్‌ద్వారా గానీ దరఖాస్తులు అందేలా చూడాలన్నారు. మిగిలిన వివరాలకు గంగాధరనెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

సంక్షిప్త వార్తలు

ఉపాధి పనులు నాణ్యతగా చేయాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి - పాలసముద్రం: మండలంలో ఉపాధి పనులు ఊపొందుకున్నాయని, పనులు నాణ్యతగా చేపట్టాలని ఎంపీడీవో విద్యావతి తెలిపారు. శనివారం శ్రీకావ్య రాజపురం పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ మీకు కూలీలు సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బిల్లులు సకాలంలో మీకు రావాలంటే రోజుకి ఉదయం, మధ్యాహ్నం రెండు ఫోటోలు మెట్ల సహాయంతో ఆన్లైన్లో పెట్టాలని, అప్పుడే మీకు బిల్లులు పెట్టడానికి అవకాశం ఉందని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఫోటోలు అప్లోడ్ చేయకపోతే బిల్లులు రావని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ బాబు, ఏపీవో బాల, ఫీల్డ్ అసిస్టెంట్ లోకేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు,

సామాన్యులను పట్టించుకోని ప్రభుత్వాలను సాగనంపాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సామాన్యులను పట్టించుకోని ప్రభుత్వాలను సాగనంపాలని మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాజిపల్లి, కరిడివారిపల్లి పంచాయతీలలో రాష్ట్రానికి పట్టిన ఇదేమి కర్మ కార్యక్రమం మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి సామాన్యులను ఎదగనీకుండా అడ్డుకుంటున్నదని వైసిపి ప్రజాప్రతినిధులు దోచుకోవడంలో ఉన్నారని, ఇసుక భూకబ్జాలు, లిక్కర్ మాఫియా గనులు దోచుకుంటున్నారని తెలిపారు. సర్పంచ్ కోకా జయప్రకాష్ నాయుడు, శ్రీనివాసులు, జనార్దన్ గౌడ్, రాజేంద్ర నాయుడు, నాగరాజు గౌడు, రాధాకష్ణ, రాధిక కష్ణకుమారి పాల్గొన్నారు.

పాలసముద్రం: వైసిపి ప్రజావ్యతిరేక పాలనను అంతమొందిద్దామని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని స్థానిక పంచాయతీ పాలసముద్రంలో తెలుగుదేశం పార్టీ చేపడుతున్న మనరాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధిచెప్పి రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేంద్రన్, శేఖర్, రాజు, బజ్జయ్య, రవినాయుడు, సాంబశివ పాల్గొన్నారు.

మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు

పులిచెర్ల: మండలం కావేటిగారిపల్లి పంచాయతీ చెన్నుపాటివారిపల్లి మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు శనివారం ఐసీడీఎస్ జిల్లా పీడీ నాగశైలజ ఒక ప్రకటనలో తెలిపారు. మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానికురాలై ఉండాలని,10వ తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈనెల27వ తేదీ సాయంత్రం 5గంటలలోపు పులిచెర్ల ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- కార్వేటినగరం: నేడు సాధారణ సర్వసభ్య సమావేశంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మోహనమురళీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ లత అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపీపీలు, కోప్షన్మెంబర్, సింగిల్ విండో అధ్యక్షుడు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే అధికారులు ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధికి సంబంధించిన నివేదికతో విధిగా పాల్గొనాలని సూచించారు.

డ్రైనేజ్ కాల్వలు క్లీన్ చేయించిన సర్పంచ్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని గంగినాయనిపల్లి గ్రామపంచాయతీ బీసీ కాలనీలోని మురుగునీటి కాలువలను సర్పంచ్ రేణుక శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గ్రీన్ అంబాసిడర్లు శుభ్రం చేశారు. కాలనీలోని మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి పూడిపోవడంతో స్థానికులు సమస్యలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సర్పంచ్ కాలువలు శుభ్రం చేయించారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మండలంలో మండలంలో మాండూస్ తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతుల పొలాలను శనివారం చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి జె.మురళీకష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా గానుగచింత గ్రామంలో వేరుశెనగ పంటనష్టం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, వారికి 80శాతం రాయితీపై వేరుశనగ విత్తనాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. రొంపిచెర్ల -2 రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సుధారాణి, ఏఈఓ ఖాదర్‌వల్లి, ఆర్‌బికె సిబ్బంది సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

డ్రమ్ము సీడర్‌తో వరి సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

డ్రమ్ము స్పీడర్‌తో వరిసాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి పద్మజ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో పశువులు, పంటలపై అవగాహన కార్యక్రమం పశువైద్యాధికారి ఆసిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పద్మజా మాట్లాడుతూ రబీ సీజన్లో వరి రైతులు డ్రమ్ము స్పీడర్ ద్వారా వరిసాగు చేసుకోవాలని, అందువలన పంటలో కాలిబాట ఏర్పడుతుందని, చీడపెడ నివారణకు ఇది ఎంతో ఉపయోగకరమన్నారు. పశువైద్యాధికారి ఆసిఫ్ మాట్లాడుతూ పాడిఆవులలో ఏడాదికి ఒక దూడ కార్యక్రమం చేపట్టాలని పాడి పశువులకు గాలికుంట వ్యాధి, లంపి స్క్రీన్ వ్యాధులు సోకకుండా ఉండేందుకు ముందస్తు టీకాలు వేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి గోపాల్, ఆర్‌బికే సిబ్బంది గాయత్రి, రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి- పలమనేరు

రాష్ట్రప్రభుత్వం పెన్షనర్లకు సకాలంలో పెన్షన్ అందేలా చేయాలని పెన్షనర్ల సంఘం పలమనేరుశాఖ అధ్యక్షులు మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక పెన్షనర్ల సంఘం భవనంలో ప్రపంచపెన్షనర్ల దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు ఈకార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పలమనేరు తహశీల్దార్ కుప్పుస్వామి హాజరై 80సంవత్సరాల పూర్తి చేసుకున్న పాండురంగయ్య, మునిరత్నంను శాలువా కప్పి సన్మానించారు. విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు తమ వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గురుమూర్తి శెట్టి, వెంకట కష్ణయ్య, రత్నారెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు అవగాహన సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు : పలమనేరులోని వాణి విద్యాశ్రం పాఠశాలలో విద్యుత్ పొదుపు అవగాహన సదస్సును పలమనేరు ఏడిఇ చిన్నబ్బ ఆధ్వర్యంలో విద్యార్థులతో శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు పుంగనూరు డివిజన్ ఈఈ విజయన్ ముఖ్యఅతిథిగా హాజరై వ్యాసరచన పోటీలు, వకత్వ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తతీయ, బహుమతులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మీప్రసాద్, ఉపాధ్యాయులు భరత్‌రావు, ఏఈ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2nd ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 613/2022

Between
P.PANDU REDDY .....Plaintiff
And
M.C.PRAVEEN ....Defendant

NOTICE TO THE DEFENDANT

To
M.C.PRAVEEN
S/o Late M.Chandrasekhar Chetty,
Old.D.No.33-1, New D.No.2-3
Bazar Street, Penumur Town
Chittoor District. ...Defendant

Sir, Please take notice in the above matter stands posted to 05-01-2023 at about 10-30 A.M for your appearance,filing vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections,either in person or through pleader, the matter will be decided basing on the available records.

Sd/- D.AMARENDRA BABU
Advocate for the Plaintff
Place : Chittoor, Date :17-12-2022

IN THE COURT OF THE 2nd ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 614/2022

Between
Smt. P.DEVI .....Plaintiff
And
M.C.PRAVEEN ....Defendant

NOTICE TO THE DEFENDANT

To
M.C.PRAVEEN
S/o Late M.Chandrasekhar Chetty,
Old.D.No.33-1, New D.No.2-3
Bazar Street, Penumur Town
Chittoor District. ...Defendant

Sir, Please take notice in the above matter stands posted to 20-01-2023 at about 10-30 A.M for your appearance,filing vakalath and objections if any. Inspite of the notice if you fail to appear and file your objections,either in person or through pleader, the matter will be decided basing on the available records.

Sd/- D.AMARENDRA BABU
Advocate for the Plaintff
Place : Chittoor, Date :17-12-2022